


RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

ప్రచురణ :తెలంగాణ , సంపాదకులు :చెరుకు ఉపేందర్ , గురువారం - 29 - ఆగష్టు - 2024 ,
సంపుటి 01, సంచిక 353, పేజీలు -4 వెల రూ.5/-

## ఏపీ మంత్రివర్గ సమావేశం..
## కేబినెట్?లో తీసుకున్న కీలక నిర్ణయాలు ఇవే!

పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది

గత ప్రభుత్వం తీసుకువచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ కేబినెట్? నిర్ణయం తీసుకుంది

స్పెషల్? ఎన్?ఫోర్స్ మెంట్ బ్యూరో రద్దుకు కేబినెట్ ఆమోదం

కేబినెట్ సమావేశంలో పోలవరానికి సంబంధించిన కీలక ప్రతిపాదన చేసింది

నవంబరు నుంచి కొత్త డయాఫ్రం వాల్?పనులు మొదలు పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది





అమరావతి: సచివాలయంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు రాష్ట్ర కేబినెట్? సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణ యాలు తీసుకున్నారు. పేపర్ లెస్ విధానంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఇదే విధానంలో కేబినెట్ నిర్వహించారు. ఇప్పటికే మంత్రులందరికీ మిగతా..2లో

పోలవరం ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణానికి రూ.12,500 కోట్ల ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఇదే జరిగితే పోలవరం పనులు వేగవంతం అయ్యే అవకాశం ఉంది. మొదటి దశ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ పెద్దలను కోరారు.

### సొంత పార్టీ పెట్టిన వారందరూ ఎంజీ రామచంద్రన్ కాలేరు



- రాజకీయ పార్టీని ఎవరు ప్రారంభించినా తమకు ఇబ్బంది లేదన్న ఆర్ఎస్ భారతి
- ఇలాంటి వారు ఒకటి రెండు నెలలు మాత్రమే ఉండి కనుమరుగైపోతారన్న నేత
- ఎంజీఆర్ కూడా తొలుత డీఎంకేలో చేరి ఆ తర్వాత చీల్చి అన్నాడీఎంకే పెట్టారని గుర్తు చేసిన భారతి
- వచ్చే ఎన్నికల్లో తన పార్టీ పోటీ చేస్తుందని ఇటీవల ప్రకటించిన విజయ్

### జన్వాడ ఫాంహౌస్ వద్ద అధికారుల కొలతలు.. నెక్స్ ఏంటి?



- కూల్చివేయకుండా అడ్డుకోవాలంటూ హైకోర్టును ఆశ్రయించిన ప్రదీప్ రెడ్డి
- నిబంధనల ప్రకారమే నడుచుకోవాలంటూ హైడ్రాకు కోర్టు సూచన
- తాజాగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన

### కెనడాలో కొత్త వలస విధానం..
### ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థుల నిరసన!

కెనడాలో కొత్త వలస విధానంతో ప్రమాదంలో 70వేల మంది విద్యార్థుల భవిష్యత్

తమను వెనక్కి పంపుతారనే ఆందోళనలో విద్యార్థులు

ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ వైఖరిపై విద్యార్థుల నిరసన

ప్రిన్స్ ఎడ్వర్డ్ ఐలాండ్ ప్రావిన్స్‌లోని లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎదుట భారతీయ విద్యార్థుల ఆందోళనలు

కొత్త వలస పాలసీతో 25 శాతం మేర తగ్గనున్న శాశ్వత నివాస నామినేషన్లు


వివరాలు 2లో..

ఢిల్లీ: కెనడా ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నూతన వలస విధానంపై ఆ దేశంలో ఉంటున్న మిగతా..2లో

### రేపిస్టులకు మరణశిక్ష..
### 10 రోజుల్లో బిల్లు: మమతా బెనర్జీ

- రాజ్‌భవన్ ఎదుట ధర్నా చేయనున్నట్లు మమతా బెనర్జీ వెల్లడి
- వచ్చే వారం అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు
- న్యాయం కావాలని వాళ్లకు లేదని, కేసును జాప్యం చేయాలని చూస్తున్నారని, ఇప్పటికే 16 రోజులైంది

కోల్‌కతా: కోల్‌కతాలో వైద్యురాలి అత్యాచారం ఘటన నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు


వివరాలు 2లో..

### ఏపీ సీఎం చంద్రబాబుతో బీజేపీ నేతల కీలక భేటీ

- ఏపీ సీఎం చంద్రబాబుతో బీజేపీ నేతలు శివప్రకాశ్, దగ్గుబాటి పురందేశ్వరి సమావేశం
- నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యతపైనే ప్రధానంగా చర్చ
- ముందుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నివాసంలో సమావేశమైన పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు



అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి రెండు న్నర నెలలు దాటింది. ఇక నామినేటెడ్ పదవులపై తెలుగు తమ్ముళ్లు ఆశలు పెట్టు కున్నారు. పొత్తులో భాగంగా సీట్లు త్యాగం చేసిన మిగతా..2లో

### రైతును మోసం చేస్తే ఉపేక్షించేది లేదు



- రాష్ట్రంలో డి.ఎ.పి, యూరియా తూనికలు, ధరల్లో తేడాలు లేకుండా డీలర్లు చూసుకోవాలన్న మంత్రి
- కొత్త చట్టాలను అనుసరించి నడచుకోవాలని సూచన
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాల్లో ఎప్పటికప్పుడు మార్పులు వస్తాయన్న మనోహర్

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు
## భూమి పూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

### సోనియా గాంధీ వల్లే తెలంగాణ స్వప్నం సాకారమైంది

రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు

భూమి పూజ అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి

గత పాలకులు పదేళ్లుగా తెలంగాణ తల్లిని మరుగున పడేశారని ఆవేదన

డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ప్రకటన



హైదరాబాద్ : హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి నేడు భూమి పూజ చేశారు.

### కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం రైతన్నకు కత్తిమీద సాముగా మారింది...


వివరాలు 2లో..

- పెసరకు మద్దతు ధర రూ. 8,682 ప్రకటించినప్పటికీ ఆ ధరకు ఎవరూ కొనుగోలు చేయని పరిస్థితి
- గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు పంటను క్వింటా రూ.6,000 నుంచి రూ.6,500 మధ్యనే రైతులు విక్రయిన్నారు
- పెసర కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్
- నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు

హైదరాబాద్ : కాంగ్రెస్ పాలనలో పంటలు పండిం చడం, పండించిన పంటలను విక్రయించుకోవడం రైతన్న కు కత్తిమీద సాముగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఇప్పటికే రుణమాఫీ, రైతు బంధు, పంట బోనస్‌ను అటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మద్దతు ధర ప్రకారం పంటలు కొనుగోలు చేసే బాధ్యతను కూడా విస్మరిస్తున్నారని మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది క్వింటా పెసరకు మద్దతు ధర రూ. 8,682 ప్రకటించినప్పటికీ ఆ ధరకు ఎవరూ కొనుగోలు చేయని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వ్యవసాయ మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల వ్యా పారులకు పంటను క్వింటా రూ.6,000 నుంచి రూ. 6,500 మధ్యనే రైతులు విక్రయి స్తారని తెలి పారు. ప్రైవేటు వ్యాపారులు ఆడిందే ఆటగా మారటంతో

## బీఆర్ఎస్ బీజేపీ విలీనం
### : కాంగ్రెస్‌కు ధమ్కీ ఇచ్చిన కేటీఆర్..!!

- కవితకు బెయిల్ వచ్చిందన్న వార్తలు బయటకు రాగానే తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి
- కొందరు నేతలైతే మీడియా సమావేశం పెట్టి మరీ బీఆర్ఎస్‌ను టార్గెట్ చేశారు
- బీజేపీ బీఆర్ఎస్ మధ్య ఒప్పందం కుదిరిందన్న కాంగ్రెస్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు కేటీఆర్
- రేవంత్ రెడ్డి నోటుకు ఓటు కేసులో నిందితుడిగ ఉండగా 2015 నుంచి ఆయన బెయిల్ పై ఉన్నారంటూ స్ట్రాంగ్ కౌంట్




హైదరా బాద్ : ఢిల్లీ మద్యం కుంభ కోణంలో ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయి ల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. కవితకు బెయిల్ వచ్చిందన్న వార్తలు బయ టకు రాగానే మిగతా..2లో

ఇక లిక్కర్ స్కామ్ కేసులో నిందితురాలి తరపున వాదించిన అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ రాజ్యసభకు పంపిందని ఇద్దరూ మంచి టచ్‌లో ఉన్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఇక వీరిద్దరికీ గట్టిగానే కౌంటరిస్తూ ఎక్స్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ పోస్టులు పెట్టారు.

### కోట్లాది మందికి గౌరవం కల్పించిన 'జన్ ధన్'కు పదేళ్లు..



2014లో 'జన్ ధన్ యోజన' పథకాన్ని ప్రారంభించిన ఎన్‌డీఏ ప్రభుత్వం

ఈ ఏడాది ఆగస్టు 14 నాటికి 53.1 కోట్లకు చేరిన లబ్ధిదారుల సంఖ్య

అలాగే 2.3 ట్రిలియన్ రూపాయలు దాటిన డిపాజిట్లు

ఢిల్లీ: దేశంలో ఆర్థిక సమ్మిళితత్వం పెంపొందించ డంతో పాటు కోట్లాది మందికి మిగతా..2లో

## సొంత పార్టీ పెట్టిన వారందరూ ఎంజీ రామచంద్రన్ కాలేరు

ఢిల్లీ: కోలీవుడ్ స్టార్ నటుడు విజయ్ పొలిటికల్ ఎంట్రీపై డీఎంకే ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఆర్ఎస్ భారతి సెటైర్ వేశారు. రాజకీయాల్లోకి వచ్చినంత మాత్రాన ప్రతి ఒక్కరు మాజీ ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్ కాలేరని పరోక్షంగా విజయ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నాగపట్టణంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయ పార్టీని ఎవరు ప్రారంభించినా తమకేమీ ఇబ్బంది లేదని పేర్కొన్నారు. వారు ఒకటి రెండు నెలలు ఉండొచ్చని, అంతకుమించి నిలవలేరని తేల్చి చెప్పారు. సొంత పార్టీ పెట్టిన వారందరూ ఎంజీ రామచంద్రన్ కాలేరని ఎద్దేవా చేశారు. ఎంజీఆర్ కూడా తొలుత పార్టీ పెట్టలేదని, మొదట ఆయన డీఎంకేలో చేరి, ఆ తర్వాత అన్నాడీఎంకే పార్టీ పెట్టారని తెలిపారు. "ఆయన (ఎంజీఆర్) డీఎంకేను వీడి, కొందరు నాయకులను తనతో తీసుకెళ్లారు. ఇది చూసి చాలామంది సొంత పార్టీలు పెట్టి తెల్లారే అసెంబ్లీలోకి ప్రవేశించాలని కలలు కంటున్నారు" అని పేర్కొన్నారు. అసెంబ్లీకి వచ్చినంత వేగంగా ఆ నేతలు మళ్లీ వెనక్కి వస్తున్నారని, ఆ పార్టీలు భాగీ పాత్రల్లాంటి వారని యువత అనుకోవడమే అందుకు కారణమని వివరించారు. డీఎంకే 75 ఏళ్లుగా పనిచేస్తోంది. ఈ కాలంలో ఎన్నో తుపానులు, సునామీలను ఎదుర్కొంది" అని ఆర్ఎస్ భారతి చెప్పుకొచ్చారు. డీఎంకేను విడిచిపెట్టిన ఎంజీఆర్ 1972లో అన్నాడీఎంకేను స్థాపించారు. ఆ తర్వాత ఆయన వరుసగా మూడుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కాగా, విజయ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో పార్టీని ప్రారంభించారు. తన పార్టీ 'తమిళగ వెట్రి కళగమ్' (టీవీకే) వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తుందని విజయ్ ఇటీవల ప్రకటించారు. పార్టీ జెండాను కూడా ఇటీవల ఆవిష్కరించారు.

## జన్వాడ ఫాంహౌస్ వద్ద అధికారుల కొలతలు.. నెక్స్ట్ ఏంటి?

హైదరాబాద్ : తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ లీజుకు తీసుకున్న జన్వాడ ఫాంహౌస్ పై హైడ్రా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ ఫాంహౌస్ నిర్మాణంలో నిబంధనలను ఖాతరు చేయలేదంటూ మొదటి నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా కల్పించుకుంది. ఫాంహౌస్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయా లేదా అనేది తేల్చేందుకు చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా మంగళవారం రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు జన్వాడ ఫాంహౌస్ కొలతలు తీసుకున్నారు. రెవెన్యూ శాఖ తరఫున సర్వేయర్, ఇరిగేషన్ శాఖ తరఫున ఇంజినీర్, మరికొందరు సిబ్బంది అక్కడి భవనం, చుట్టూ ఉన్న ప్రహరీ, చెరువు ఎఫ్‌టీఎల్ మార్కింగ్, బఫర్ జోన్ ఎంత వరకు విస్తరించి ఉందన్న దానిపై వివరాలను సేకరించారు. గ్రామ సర్పంచ్ గతంలో భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో గ్రామ నక్ష ప్రకారం మొత్తం వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. తమ పరిశీలనలో గుర్తించిన విషయాలపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పారు. ఫాంహౌస్ నిర్మాణంలో శంకర్ పల్లి నాలా ఆక్రమణకు గురైందని, ఈ నిర్మాణం జీవో 111 పరిధిలోకి వస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా అధికారులు క్షేత్ర స్థాయిలో కొలతలు తీసుకోవడం హాట్ టాపిక్ గా మారింది. ఫాంహౌస్ కూల్చివేత తప్పదని ప్రచారం జరుగుతోంది. కాగా, ఈ ఫాంహౌస్ కేటీఆర్ దేనని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తుండగా.. తన స్నేహితుడు ప్రదీప్ రెడ్డి నుంచి లీజుకు తీసుకున్నానని కేటీఆర్ వివరణ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తానే దగ్గరుండి కూల్చివేయిస్తానని అన్నారు.

## రేపిస్టులకు మరణశిక్ష.. 10 రోజుల్లో బిల్లు: మమతా బెనర్జీ

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో రేపిస్టులకు కఠినమైన శిక్షను విధించాలని సీఎం మమతా బెనర్జీ తెలిపారు. దీని కోసం వచ్చే వారం అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆ సమావేశాల్లో బిల్లును పాస్ చేస్తామని, రేపిస్టులకు మరణశిక్ష పడేలా ఆ బిల్లును రూపొందిస్తున్నట్లు దీదీ తెలిపారు. ఆ బిల్లును గవర్నర్‌కు పంపిస్తామని, ఒకవేళ గవర్నర్ బిల్లును ఆమోదించకుంటే, అప్పుడు తాము రాజ్‌భవన్ ఎదుట ధర్నా చేయనున్నట్లు మమతా బెనర్జీ వెల్లడించారు. ఇలాంటి బిల్లును గవర్నర్ పాస్ చేయాల్సిందే అని, ఇలాంటి వాటి నుంచి తప్పించుకోలేరని ఆమె చెప్పారు. ట్రైనీ వైద్యురాలి రేప్, మర్డర్ కేసును .. ప్రస్తుతం సీబీఐ విచారిస్తున్నది. అయితే ఆ కేసును సీబీఐ టేకోవర్ చేసుకుని 16 రోజులు అవుతోందని, న్యాయం జరగలేదని మమతా బెనర్జీ ఆరోపించారు. తృణమూల్ పార్టీ స్టూడెంట్ వింగ్ వ్యవస్థాపక వేడుకలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. కేసును చేధించేందుకు అయిదు రోజుల సమయం అడిగానని,కానీ ఆ కేసును సీబీఐకి అప్పగించినట్లు చెప్పారు. న్యాయం కావాలని వాళ్లకు లేదని, కేసును జాప్యం చేయాలని చూస్తున్నారని, ఇప్పటికే 16 రోజులైందని, ఇక న్యాయం ఎక్కడ ఉందని ఆమె అడిగారు.

## కెనడాలో కొత్త వలస విధానం..
## ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థుల నిరసన!

మొదటి పేజి తరువాయి

భారతీయ విద్యార్థుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. తమను వెనక్కి పంపు తారేమోననే ఆందోళనతో భారతీయ విద్యార్థులు కెనడా ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. కాగా, ఎన్‌డీటీవీ నివేదిక ప్రకారం ప్రస్తుతం కెనడా తెచ్చిన కొత్త వలస విధానంతో దాదాపు 70వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. తమను వెనక్కి పంపుతారనే ఆందోళన విద్యార్థుల్లో నెలకొంది. దాంతో వాళ్లు ఆందోళనలకు దిగుతున్నారు. ఇక అంతర్జాతీయ విద్యార్థులు, మరీ ముఖ్యంగా భారతీయులు మంచి భవిష్యత్తు కోసం ఉత్తర అమెరికా దేశాలకు భారీ మొత్తంలో వలస వెళుంటారు. అందులో అమెరికా, కెనడాకు వెళ్లడానికి ఎక్కువ శాతం మంది ఆసక్తి చూపిస్తుంటారు. కానీ, కెనడా నూతన వలస విధానం ఇప్పుడు విద్యార్థుల పాలిట శాపంగా పరిణమించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే కెనడాలోని ప్రిన్స్ ఎడ్వర్డ్ ఐలాండ్ ప్రావిన్స్‌లోని లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎదుట భారతీయ విద్యార్థులు క్యాంపు ఏర్పాటు చేసి ఆందోళనలు నిర్వహిస్తున్నారు. గడిచిన మూడు నెలలుగా ఈ నిరసనలను కొనసాగిస్తున్నారు. ఇటువంటి ఆందోళనలే ఆంటారియో, మని టోబా, బ్రిటిష్ కొలంబియాల్లోనూ జరుగుతున్నాయి. ఇక కొత్త వలస విధానం కారణంగా శాశ్వత నివాస నామినేషన్లు 25 శాతం మేర తగ్గనున్నాయి. దీంతో పాటు స్టడీ పర్మిట్లు కూడా పరిమితమవుతాయి. దాంతో భారతీయ విద్యార్థులకు అధిక నష్టం కలుగుతుందని తెలుస్తోంది. కాగా, కెనడా కొత్త వలస విధానం తీసుకురావడానికి ప్రధాన కారణం ఆ దేశంలో విదేశీయుల సంఖ్య గణనీయంగా పెరగడమే. ఎంతగా అంటే గత ఏడాదిలో పెరిగిన దేశ జనాభాలో 97 శాతం మంది విదేశాల నుంచి వచ్చి స్థిరపడినవారే ఉన్నట్లు ఫెడరల్ డేటా తెలిపింది. ఇలా జనాభా విపరీతంగా పెరగడంతో స్థానికంగా ఇళ్లు, ఉద్యోగాల సంక్షోభం తలెత్తింది. దీంతో జస్టిన్ ట్రూడో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. అటు సర్వేల్లో ట్రూడో పట్ల వ్యతిరేకత పెరిగినట్లు తేలింది. దాంతో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయన దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. విదేశీ తాత్కాలిక వర్కర్ల వీసాలపై పరిమితి విధిస్తూ ట్రూడో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగానే 2022లో తెచ్చిన వర్క్ పర్మిట్లను విస్తరించాలనుకున్న విధానానికి స్వస్తి పలికింది. దీంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కెనడా 2023లో అత్యధికంగా 1,83,820 విదేశీ తాత్కాలిక వర్క్ పర్మిట్లను జారీ చేసింది. 2019తో పోలిస్తే అది 88 శాతం అధికం. అయితే కొత్త విధానంతో ఈ ఏడాది ఈ పర్మిట్లకు భారీగా కోత పడింది. ఈ కొత్త పాలసీ ప్రకారం నిరుద్యోగిత రేటు 6 శాతం కంటే అధికంగా ఉన్న ప్రాంతాల్లో వర్క్ పర్మిట్లను తిరస్కరిస్తారు. అయితే, వ్యవసాయం, ఆహార శుద్ధి, నిర్మాణ, ఆరోగ్య రంగాలకు దీని నుంచి మినహాయింపు నిచ్చారు. వచ్చే మూడేళ్లలో మొత్తం దేశ జనాభాలో తాత్కాలిక విదేశీ నివాసితుల సంఖ్యను 5 శాతానికి తగ్గించాలని కెనడా ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో భాగంగా పలు చర్యలకు ఉపక్రమించింది ట్రూడో సర్కార్.

## కోట్లాది మందికి గౌరవం కల్పించిన 'జన్ ధన్'కు పదేళ్లు..

మొదటి పేజి తరువాయి

గౌరవం కల్పించిన 'జన్ ధన్ యోజన' పథకానికి పదేళ్లు పూర్తయ్యాయంటూ ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా గుర్తు చేశారు. "ఈ రోజు ఇదో అద్భుత సందర్భం. జన్‌ధన్ యోజనకు పదేళ్లు. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన లబ్ధిదారులందరికీ అభినందనలు. జన్ ధన్ యోజన ఆర్థిక సమ్మిళితత్వాన్ని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి, ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం కీలకంగా మారింది'' అని ప్రధాని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా, 2014లో ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం.. పొదుపు ఖాతాలు, క్రెడిట్, ఇన్సూరెన్స్, పెన్షన్‌ల వంటి ఆర్థిక సేవలను సరసమైన ధరలకు అందించడంలో కీలకపాత్ర పోషించింది. ఈ ఏడాది ఆగస్టు 14 నాటికి ఈ పథకంలోని లబ్ధిదారుల సంఖ్య 53.1కోట్లకు చేరింది. ఈ లబ్ధిదారుల్లో దాదాపు 300 మిలియన్ల మంది మహిళలు ఉండడం విశేషం. అలాగే డిపాజిట్లు 2.3 ట్రిలియన్ రూపాయలు దాటాయి.

## రైతును మోసం చేస్తే ఉపేక్షించేది లేదు

అమరావతి : కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో రైతుని ఆదుకునేందుకు అంకిత భావంతో పని చేస్తుందని, రైతుకి భరోసా ఇచ్చే విధంగా ముందుకు వెళుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని పౌరసరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగు మందుల తయారీదార్లు, డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యూరియా, డిఏపి, ఎరువులు, పురుగు మందుల అమ్మకాల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. కొలతలు, ధరల్లో తేడాలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. రైతు మోసపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బరువు, ఎమ్మార్పీల్లో తేడాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం సేకరణ దగ్గర నుంచి కనీస మద్దతు ధర పకడ్బందీగా ప్రతి రైతుకీ అందించే విధంగా ఈ ఖరీఫ్ సమయానికి సిద్ధం అవుతున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాల్లో ఎప్పటికప్పుడు మార్పులు వస్తాయని తెలిపారు. మారిన చట్టాలకు అనుగుణంగా అంతా ముందుకు వెళ్లాలన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన యూనిట్ సేల్ ప్రైస్ నిబంధనను తయారీదార్లు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎల్లవేళలా వినియోగదారుడి పక్షాన నిలబడుతుందని అన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే మనమంతా సంతోషంగా ఉంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని అన్నారు. తయారీదార్లు, డీలర్లు రైతుల్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళ్లాలన్నారు. తొలుత తూనికలు, కొలతల శాఖ జాయింట్ కంట్రోలర్ బి. రామ్ కుమార్ కొత్తగా వచ్చిన చట్టాలు, నిబంధనలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

## ఏపీ మంత్రివర్గ సమావేశం.. కేబినెట్‌లో తీసుకున్న కీలక నిర్ణయాలు ఇవే!

మొదటి పేజి తరువాయి

ట్యాబ్‌లు అందజేసి వారికి శిక్షణ కూడా ఇచ్చారు.

కేబినెట్?లో తీసుకున్న కీలక నిర్ణయాలు ఇవే..

గత ప్రభుత్వం తీసుకువచ్చిన రివర్స్?టెండరింగ్? విధానాన్ని రద్దు చేస్తూ కేబినెట్? నిర్ణయం తీసుకుంది. పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. పోలవరం ఎడమ కాలువ పునరుద్ధరణ కు ఆమోదం లభించింది. ఈ పనులకు ప్రస్తుతం చేస్తున్న కాంట్రాక్టర్?నే కొనసాగిస్తారు. అబ్కారీ శాఖ పునర్?వ్యవస్థీకరణ మంత్రివర్గం నిర్ణయించింది. ఇందులో భాగంగా స్పెషల్? ఎన్?ఫోర్స్ మెంట్ బ్యూరో రద్దుకు కేబినెట్? ఆమోదం తెలిపింది. ఎక్సైజ్ శాఖకు ప్రత్యామ్నాయంగా గత ప్రభుత్వం ఈ వ్యవస్థను తీసుకువచ్చింది. అదేవిధంగా పట్టాదారు పాసు పుస్తకాల పై ఉన్న మాజీ సీఎం జగన్? బొమ్మను, రాజకీయ లోగోలను కూడా తొలగించనున్నారు.దీనిపై ఇక నుంచి రాజముద్రను ముద్రించి అందజేస్తారు. 21.86 లక్షల పట్టాదారు పాసు పుస్తకాలపై కొత్తగా ప్రభుత్వ అధికారిక చిహ్నాన్ని వేస్తారు. అదేవిధంగా 77 లక్షల సర్వే రాళ్ల పై కూడా జగన్? బొమ్మను తొలగించి వినియోగించుకునేందుకు కేబినెట్?ఆమోదం తెలిపింది. 22ఎ, ఫ్రీ హోల్డు భూముల వివాదంపై రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. వివాదాల్లో ఉన్న భూముల రిజిస్ట్రేషన్?లను నిలిపివేతకు మంత్రివర్గం ఆమోదం తెలియజేసింది. రాష్ట్రంలో కొత్తగా 2,774 రేషన్? దుకాణాల ఏర్పాటు చేయనున్నారు. ఈ రేషన్? దుకాణాల్లో ఈ పాస్? మిషన్ల కొనుగోలుకు నిధులు కేటాయించనున్నారు. మున్సిపల్? శాఖలో 269 సూపర్? న్యూమరీ పోస్టులు భర్తీ చేపట్టనున్నారు. ఇంకా పలు అంశాలపై కేబినెట్?లో చర్చ కొనసాగుతోంది.

కేంద్రం నుంచి.. మరో'వరం'..నేటి కేంద్ర కేబినెట్ అజెండాలో చేర్పు

కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు మరో తీపి కబురు . కేబినెట్ సమావేశంలో పోలవరానికి సంబంధించిన కీలక ప్రతిపాదన చేసింది. పోలవరం ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణానికి రూ.12,500 కోట్ల ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఇదే జరిగితే పోలవరం పనులు వేగవంతం అయ్యే అవకాశం ఉంది. మొదటి దశ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ పెద్దలను కోరారు. 12,500 కోట్ల ప్రతిపాదనలకు ఇప్పటికే పబ్లిక్ ఇన్వెస్ట్ మెంట్ బోర్డు ఆమోదం తెలిపింది. నవంబరు నుంచి కొత్త దయాఫ్రం వాల్?పనులు మొదలు పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పనుల్లో వేగం పెంచేందుకు కేంద్రం నుంచి వచ్చే నిధులు వేగవంతం కానున్నాయి. అమరావతి, పోలవరం తనకు రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడు చెబుతుంటారు. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రజల కల కూడా. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్ర రైతులకు సాగునీటి కష్టాలు తీరతాయి. సముద్రంలో వృధాగా పోయే నీటిని నిల్వ చేయవచ్చు. ఇవన్నీ తెలిసినా గత ప్రభుత్వం దీనిని ప్రాధాన్యత అంశంగా తీసుకోలేదనే అపవాదు మూటగట్టుకుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును పరిశీలించారు. అప్పటి వరకు జరిగిన పనుల పై ఆరా తీశారు. అనంతరం పోలవరం ప్రాజెక్టులో ప్రస్తుత సవాళ్లను అధ్యయనం చేసి సరైన మార్గనిర్దేశనం చేసేందుకు కేంద్ర జల సంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ కలిసి విదేశీ నిపుణుల బృందాన్ని ప్రభుత్వం నియమించింది. ఈ బృందం పోలవరాన్ని పరిశీలించి కీలక సిఫార్సులు చేసింది. డిజైన్ మార్పులతో కొత్త డయాఫ్రం వాల్, ప్రధాన డ్యాం నిర్మించాలని పేర్కొంది. దీంతో వేగంగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేయాలని భావించింది. ఇందుకోసం కొత్త ప్రాజెక్ట్ డిజైన్‌ను కూడా సిద్ధం చేసింది. ఈ డీపీఆర్‌కు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ, కేంద్ర జలసంఘం, సాంకేతిక సలహామండలి, రివైజ్డ్ కాస్ట్ కమిటీ, పెట్టుబడుల అనుమతి మండలి ఆమోదముద్ర వేశారు. చివరిగా కేంద్ర కేబినెట్?ఆమోదం పొందాల్సి ఉండగా నేడు ఆ అంశాన్ని సమావేశపు అజెండాలో చేర్చారు.

ఢిల్లీ పర్యటనలో ఇదే అంశం..

పోలవరానికి సంబంధించి కూటమి ప్రభుత్వం కొత్త డీపీఆర్? రూపొందించింది. ఇది ముందుకు సాగాలొంటే కేంద్ర నుంచి తప్పనిసరిగా నిధులు విడుదల కావాలి. వారం కిందట చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. రెండు రోజులు అక్కడే ఉన్నారు. ఎన్?డీఏ పెద్దలతో కలిశారు. ముఖ్యంగా పోలవరానికి నిధుల గురించే ఆయన ప్రధాని మోడీ, మంత్రులతో నిర్మలా సీతారామచినట్న్?, పాటిల్?తో చర్చించలు సమాచారం. పోలవరంలో 45.72 మీటర్ల మేర నీళ్లు నిలబెట్టేలా చేపట్టబోయే అన్ని పనులకు నిధులు సమకూర్చాలని ఆయన కోరారు. ఈ మేరకు నాలుగు రోజుల కిందటే కేంద్రం క్యాబినెట్? అజెండాను సిద్ధం చేయగా..నేడు దానిని ఆమోదించనుంది.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



ఈ భూమి పూజ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్టీ నేత కె.కేశవరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భూమి పూజ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలని భావించామని, కానీ సమయం లేదని తెలిపారు. కొన్ని రోజుల వరకు మంచి ముహూర్తాలు లేకపోవడంతో, ఇవాళ్టి ముహూర్తానికి భూమి పూజ చేశామని వెల్లడించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ స్వప్నం సాకారమైందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆశయసిద్ధి ఉంటే ఏదైనా సాధ్యమేనని తెలంగాణ ఉద్యమం చెబుతోందని అన్నారు. ఇచ్చిన మాటను సోనియా నిలబెట్టుకోవడం వల్లే 2014లో తెలంగాణ రాష్ట్రం అవతరించిందని వివరించారు. కానీ, గత సర్కారు పదేళ్ల పాటు తెలంగాణ తల్లి ఊసే లేకుండా వ్యవహరించిందని, తెలంగాణ తల్లిని మరుగునపడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి కంటే స్వప్రయోజనాలకే పెద్దపీట వేసుకున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. కాగా, తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైన డిసెంబరు 9వ తేదీ అంటే తెలంగాణ ప్రజలకు పండుగ రోజు అని, ఆ రోజునే తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మిలియన్ మార్చ్ తరహాలో భారీ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో తెలంగాణ తల్లిని తెరమరుగు చేశారని అన్నారు. రాజకీయ విమర్శల జోలికి పోను కానీ... అంటూనే గత పాలకులపై ఫైరయ్యారు. సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి... 2014 నుంచి 2024 వరకూ సుమారు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నవాళ్లు ఎన్నెన్నో నిర్మించామని, ప్రపంచానికే ఆదర్శంగా నిలబడ్డామని గొప్పలు చెప్పుకుంటారు కానీ... తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెరమరుగు చేశారని విమర్శించారు. ఎందుకంటే... తెలంగాణ తల్లి కంటే వారే ప్రాధాన్యత, వారే తెలంగాణకు సర్వం, నేనే తెలంగాణ.. తెలంగాణే నేను అన్నట్లుగా గత పాలకులు వ్యవహరించారని తెలిపారు. అటువంటి పాతవిధానాలకు ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విరుద్ధమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతి భవన్ ప్రస్తావనను తీసుకొచ్చారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇందులో భాగంగా... గత పాలకులు ప్రగతి భవన్ పేరు చెప్పి పెద్ద గడీని ఏర్పాటు చేసుకుని, చుట్టూ ముళ్లకంచెలు పెట్టుకున్నారని.. వందల సంఖ్యలో పోలీసుల పహారా మధ్య వారు భద్రంగా అక్కడ ఉండి, తెలంగాణ ప్రజలకు ప్రవేశం లేదని నిషేధించారని తెలిపారు. అలాంటి ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చినట్లు తెలిపారు. %ూశ్రీంశీ =ఝు౧% - జగన్ తీసుకొచ్చిన విధానం రద్దు... కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలివే! అలాంటి ప్రగతి భవన్ అనే గడీని.. నేడు తెలంగాణ ప్రజలు తమ సమస్యలను చెప్పుకునే ప్రదేశంగా మార్చినట్లు తెలిపారు! ఇక సచివాలయం అంటే తెలంగాణ పరిపాలనకు గుండె అని.. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే ఇక్కడి నుంచే విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని.. అయితే గత పాలకులు మాత్రం సచివాలయంలో అందుబాటులో ఉండేవారు కాదని ఫైరయ్యారు. ఇక, దసరాకు మంచి రోజులు లేవని.. అందుకే ఇవాళ భూమిపూజ చేసినట్లు చెప్పిన రేవంత్ రెడ్డి... రాష్ట్ర ప్రజలకు పండగ రోజైన డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు ప్రకటించారు!

## బీఆర్ఎస్ బీజేపీ విలీనం

మొదటి పేజి తరువాయి




తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇటు కాంగ్రెస్ అటు బీజేపీ రాష్ట్ర నేతలు బీఆర్ఎస్ లేదా కేసీఆర్ టార్గెట్‌గా సోషల్ మీడియాలో పోస్టింగుల మీద పోస్టింగులు పెట్టారు. కొందరు నేతలైతే మీడియా సమావేశం పెట్టి మరీ బీఆర్ఎస్‌ను టార్గెట్ చేశారు. బీఆర్ఎస్ బీజేపీ రహస్య ఒప్పందం మేరకే కవితకు బెయిల్ వచ్చిందని దీని వెనుక కథను కేసీఆర్ నడిపారంటూ కాంగ్రెస్ దుయ్యబట్టింది. ఇక లిక్కర్ స్కామ్ కేసులో నిందితురాలి తరపున వాదించిన అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ రాజ్యసభకు పంపిందని ఇద్దరూ మంచి టచ్‌లో ఉన్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఇక వీరిద్దరికీ గట్టిగానే కౌంటరిస్తూ ఎక్స్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ పోస్టులు పెట్టారు. బీజేపీ బీఆర్ఎస్ మధ్య ఒప్పందం కుదిరిందన్న కాంగ్రెస్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు కేటీఆర్.కాంగ్రెస్ అగ్రనేతలకు కూడా పలు కేసుల్లో బెయిల్ వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేశారు. డిసెంబర్ 2015లో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఉన్న ఈడీ కేసుల్లో వారికి బెయిల్ వచ్చిందని గుర్తు చేసిన కేటీఆర్...ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న ఆప్ నేత మనీష్ సిసోడియాకు కూడా వారం రోజుల క్రితమే బెయిల్ మంజూరైందని చెప్పారు. ఇక తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటుకు ఓటు కేసులో నిందితుడిగ ఉండగా 2015 నుంచి ఆయన బెయిల్ పై ఉన్నారంటూ స్ట్రాంగ్ కౌంట్ ఇచ్చారు. వీరందరికీ ఎన్డీయే ప్రభుత్వంలోనే బెయిల్ వచ్చిందన్న కేటీఆర్.. బీజేపీ కాంగ్రెస్ పార్టీలు ఒకటే అని అనుకోవచ్చా అంటూ ప్రశ్నించారు. దీనిపై కాంగ్రెస్ నేతలు స్పందించాలని కేటీఆర్ కోరారు. ఇదిలా ఉంటే మంగళవారం సుప్రీంకోర్టు కవితకు బెయిల్ మంజూరు చేయగానే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ బీజేపీలో విలీనమయ్యే ప్రక్రియ ప్రారంభమైందనే వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులు ఢిల్లీ కేంద్రంగా బీజేపీ అగ్రనాయకులతో చర్చలు జరిపారని ఆ చర్చలు ఫలించగాన కవితకు బెష్ రావులు ఢిల్లీ కేంద్రంగా బీజేపీ అగ్రనాయకులతో చర్చలు జరిపారని ఆ చర్చలు ఫలించగాన కయిల్ వచ్చేందుకు ఈడీ సహకరించిందని అన్నారు. కవితకు ఇప్పుడే బెయిల్ ఎలా వచ్చిందనే అంశంపై లోతుగా విశ్లేషిస్తే బీజేపీ బీఆర్ఎస్‌ల రహస్య ఒప్పందం గురించి స్పష్టమవుతుందని అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత ఈ ఏడాది మార్చి 15వ తేదీన అరెస్టు అయ్యారు. దాదాపుగా 161 రోజులు జైలు జీవితం గడిపిన ఆమెకు షరతులతో కూడిన బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది అత్యున్నత ధర్మాసనం.

## కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం రైతన్నకు కత్తిమీద సాముగా మారింది...

మొదటి పేజి తరువాయి

రైతులు క్వింటాకు రూ.2,500 పైగా నష్టపోతున్నారని చెప్పారు. ఎన్నికలకు ముందు ఒక తీరుగా.. అధికారంలోకి వచ్చాక మరొక తీరుగా వ్యవహరించడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనమని హరీశ్‌రావు అన్నారు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలు వీడాలని సూచించారు. మార్క్‌ఫెడ్ ద్వారా పెసర కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

హరీశ్ రావు లేఖ..

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారికి,

ఆహార పంటల బదులు పప్పుధాన్యాల సాగుతో మెరుగైన లాభాలు సాధించవచ్చన్న రైతుల ఆశలు అడియాశలు చేసేలా మీ ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయం. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది క్వింటా పెసరకు మద్దతు ధర రూ. 8,682 ప్రకటించినప్పటికీ ఆ ధరకు ఎవరూ కొనుగోలు చేయని పరిస్థితి నెలకొంది. దీంతో వ్యవసాయ మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు పంటను క్వింటా రూ.6,000 నుంచి రూ.6,500 మధ్యనే రైతులు విక్రయిన్నారు. ప్రైవేటు వ్యాపారులు ఆడిందే ఆటగా మారటంతో రైతులు క్వింటాకు రూ.2,500 పైగా నష్టపోతున్నారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం.

మద్దతు ధరకు వ్యాపారులు పంటలు కొనుగోలు చేయని పరిస్థితుల్లో కేసీఆర్ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేది. దీంతో మార్కెట్ లో పోటీ ఏర్పడి వ్యాపారులు సైతం ఎక్కువగా చెల్లించి పంటలు కొనుగోలు చేసేవారు. కానీ ఈ సంవత్సరం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం ప్రదర్శించడం పెసర పంట రైతులకు శాపంగా మారింది. కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించే పరిస్థితి లేదని ఖమ్మం, మహబూబాబాద్, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, నారాయణ పేట, సూర్యాపేట తదితర జిల్లాల రైతులు తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారు. పంట మొత్తం అమ్ముకున్నాక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే దళారులకు ఉపయోగంగా ఉంటుంది తప్ప రైతన్నలకు కాదన్న విషయాన్ని మీరు గుర్తించాలి.



రైతన్నను మరోసారి మోసం చేశారు.

ఇప్పటికే రుణమాఫీ, రైతు బంధును అటకెక్కించిన మీ ప్రభుత్వం మద్దతు ధరకు అదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తామన్న మాటను బోగస్ చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు మంగళం పాడారు. అదే తీరుగా ఇప్పుడు మద్దతు ధర ప్రకారం పంటలు కొనుగోలు చేసే బాధ్యతను విస్మరిస్తున్నారు. రైతుల నెత్తిన మరోసారి టోపీ పెడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలు పండించడం, పండించిన పంటలను విక్రయించుకోవడం రైతన్నకు కత్తిమీద సాముగా మారింది.

రైతు వ్యతిరేక విధానాలు వీడాలి.

ఎన్నికలకు ముందు ఒక తీరుగా, అధికారంలోకి వచ్చాక మరొక తీరుగా వ్యవహరించడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనం. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను వీడాలని, మార్క్ ఫెడ్ ద్వారా పెసర కొనుగోలు కేంద్రాలు జిల్లాల్లో తక్షణం ఏర్పాటు చేసి రైతులు నష్టపోకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## ఏపీ సీఎం చంద్రబాబుతో బీజేపీ నేతల కీలక భేటీ

మొదటి పేజి తరువాయి

టీడీపీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు కీలక నామినేటెడ్ పదవులు దక్కుతాయన్న ఆశతో ఉన్నారు. అయితే ప్రభుత్వంలో టీడీపీ భాగస్వామ్యంగా ఉన్న జనసేన, బీజేపీ నేతలు కూడా నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నారు. దీంతో నామినేటెడ్ పదవుల నియామకాలలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈ తరుణంలో బీజేపీ కీలక నేతలు మంగళవారం టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబుతో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సీఎం చంద్రబాబుతో బీజేపీ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి భేటీ అయ్యారు.

తాజా రాజకీయ పరిణామాలతో పాటు కూటమిలో నెలకొన్న అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తుంది. అలానే నామినేటెడ్ పదవుల్లోనూ బీజేపీ నేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు సమాచారం. చంద్రబాబుతో భేటీకి ముందు విజయవాడలోని పురందేశ్వరి నివాసంలో బీజేపీ నేతలు సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎంపీ సీఎం రమేశ్, రాష్ట్ర మంత్రి వై సత్యకుమార్ యాదవ్, బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు, విప్ ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, డాక్టర్ పార్థసారథి, ఎన్ ఈశ్వరరావు, రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ తదితరులు పురందరేశ్వరి నివాసంలో సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలతో పాటు రాష్ట్రంలో పార్టీ బలోపేతం చేయడం, నామినేటెడ్ పదవులు, జిల్లాల వారీగా ప్రాధాన్యత తదితర అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది.

ప్రభాత సూర్యుడు

సంపాదకీయం

# మాయరోగం... మరోసారి!

## (విశ్లేషణ)

అవును... మళ్ళీ మరో మాయరోగం బయటకొచ్చింది. డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో మంకీపాక్స్ (ఎంపాక్స్) తాజాగా విజృంభించింది. స్వీడన్ నుంచి పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ దాకా అనేక ప్రాంతాలకు విస్తరించింది. ఫలితంగా, ప్రపంచం మరోసారి ఉలిక్కిపడింది. దీన్ని ఆందోళన చెందా ల్సిన అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా రెండేళ్ళలోనే రెండోసారి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకటించాల్సొచ్చింది. భారత్ సైతం ఎయిర్‌పోర్ట్‌లు, ఆస్పత్రుల్ని అప్రమత్తం చేసి, కాంగో సహా మధ్య ఆఫ్రికా దేశాల నుంచి వస్తున్న ప్రయాణికుల ఆరోగ్యంపై కన్నేసింది. మాస్కుల ధారణ, చేతుల పరిశుభ్రత, గుంపుల్లో తిరగకపోవడం లాంటి ముందుజాగ్రత్తలే శ్రీరామ రక్ష అని మంకీపాక్స్ మరోసారి గుర్తుతెచ్చింది. తరచూ తలెత్తుతున్న ఈ వైరస్‌ల రీత్యా ఔషధ పరి శోధన, ఆరోగ్య వసతుల కల్పనపై మరింత పెట్టుబడి పెట్టాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పింది. ప్రపంచంపై ఎంపాక్స్ పంజా విసరడం ఇప్పటికిది మూడోసారి. అసలు 15 నెలల పైచిలుకు క్రితం ఇది ఇక ఆందోళన చెందాల్సినది కాదని డబ్ల్యూహెచ్ఓ తేల్చింది. తీరా ఇటీవల కొద్ది వారాలుగా వైరస్ పునర్ విజృంభణతో ఆగస్ట్ 14న మరోసారి అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సి వచ్చింది. దీనికి కారణం లేకపోలేదు.2023 సెప్టెంబర్ నుంచి కేసులు పెరుగుతున్నాయి. పైగా గతంలో 2022–23లో ప్రపంచాన్ని చుట్టుముట్టినప్పటితో పోలిస్తే, ఈసారి జన్యుపరంగా విభిన్నమైన వైరస్ (క్లాడ్ 1బి వేరియంట్) దీనికి కారణమవుతోంది. ఈ సాంక్రమిక వ్యాధి గతంలో ఒకరి నుంచి మరొకరికి లైంగిక సంపర్కం ద్వారానే వ్యాపించేది. కొత్త వేరియంట్ ఇప్పుడు రోగితో స్పర్శ, దగ్గరగా మాట్లాడడం, రోగి వాడిన దుస్తులు, దుప్పట్లు వాడడం ద్వారా కూడా వ్యాపిస్తున్నట్టు నిపుణుల మాట. మరణాల రేటూ మునుపటి కన్నా పెరిగింది. ఈ ఒక్క ఏడాదే 116కి పైగా దేశాల్లో 15,600కి పైగా కేసులు నమోదయ్యాయి. 500 పైచిలుకు మంది ప్రాణాలు కోల్పోయారు. ఆఫ్రికాలో నిరుటితో పోలిస్తే ఇప్పుడు మరణాలు 160 శాతం పెరిగాయి. ప్రపంచంలో దాదాపు 70 లక్షల మందికి పైగా మరణానికి కారణమైన కోవిడ్ లానే మంకీపాక్స్‌కూ జనం భయపడుతున్నది అందుకే! ఏడాది ట్కక్రితం అత్యవసర పరిస్థితిని ఎత్తివేసినప్పుడే ఎంపాక్స్‌పై దీర్ఘకాలిక నిఘా, నియంత్రణ ప్రణాళికలు అవసరమని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. ఈ వ్యాధి సాంక్రమిక రోగ విజ్ఞానంపై ఇంకా పూర్తిగా అవగాహన లేదంటూ ప్రజారోగ్య నిపుణులు, వైరస్ శాస్త్రవేత్తలు సైతం హెచ్చరించారు. అయినా సరే ఈ రోగాన్ని కనిపెట్టే పరీక్షల్ని మెరుగుపరచడం, టీకాలు – యాంటీ వైరల్ మందులకు సంబంధించి క్లినికల్ పరీక్షలపై దృష్టి పెట్టడం, టీకాల తయారీని విస్తరించడం లాంటి చర్యలేవీ ఆచరణలో పెట్టలేదు. ఈ అంతర్జాతీయ నిర్లక్ష్యమే ఇప్పుడు శాపమైంది. ఇవాళ్టికీ మంకీపాక్స్‌కు టీకాల సరఫరా పరిమితం. నియంత్రణకు కోటి డోసుల అవసరం ఉంటే, 2.1 లక్షల డోసులే తక్షణం అందుబాటులో ఉన్నాయట. డోసులు దానం చేస్తామని యూరోపియన్ యూనియన్, అమెరికాలు వాగ్దానం చేశాయి కానీ, వ్యాక్సిన్‌లపై ఇప్పటికీ కొన్ని అధికాదాయ దేశాల గుత్తాధిపత్యమే సాగుతోంది. అత్యవసరంలో ఉన్న అనేక దేశాలకు అది పెద్ద దెబ్బ. ఆఫ్రికాలో అవసరమున్నా యూరోపియన్ దేశాల్లోనే టీకాలను మోహరించడమే అందుకు ఉదాహరణ. కోవిడ్ కాలంలో లానే ఇప్పుడూ పేదదేశాలకు సాంకేతికత బదలాయింపు జరగట్లేదు. టీకాలకై పెనగులాట తప్పట్లేదు. మహమ్మా రుల కట్టడికి ఒక సమానత్వ ఒప్పందంపై ప్రపంచ దేశాలు విఫలమైతే దెబ్బతినేది ప్రజారోగ్యమే! మన దేశంలోనూ ఈ ఏడాది మంకీపాక్స్ కేసులు బయటపడ్డాయి. ప్రస్తుతం యాక్టివ్ కేసులేవీ లేవనీ, మన దగ్గర ఇది పెద్దయెత్తున రాకపోవచ్చనీ అంచనా. అయినా అప్రమత్తత తప్పదు. కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిపి, చర్యలు ప్రారంభించింది. రోగ నిర్ధారణ వసతు లతో పాటు, ఆరోగ్య బృందాల్లో అవగాహన పెంచే ప్రయత్నం చేస్తోంది. అక్కడితో ఆగకుండా ప్రజల్లో చైతన్యం కల్పించాలి. రాష్ట్రాలతో అన్ని రకాల కీలక సమాచారాన్ని పంచుకోవాలి. నిజానికి, ఇలాంటి వైరస్‌ల విజృంభణ వేళ వ్యవహరించాల్సిన తీరుపై కోవిడ్ విలువైన పాఠాలే నేర్పింది. ఇన్‌ఫెక్షన్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. అలాగే, కేసుల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలి. ప్రాథమిక అంశాలే అనిపించినా, ఇవే అతి ముఖ్యం. కోవిడ్‌లో లాగా కాక ఈసారైనా రోగ నిర్ధారణ కిట్లు, టీకాలు వర్ధమాన దేశాలకు సక్రమంగా చేరితేనే ఉపయోగం. సరిహద్దులు దాటి సులభంగా విస్తరించే ఇలాంటి మాయదారి రోగాలను కట్టడి చేయాలంటే అన్నిచోట్లా సమస్థాయిలో ప్రయత్నాలు జరగడం కీలకం. వ్యాధి సోకిన, సోకే అవకాశం ఉన్న వర్గాలన్నిటికీ టీకాలు అందుబాటులో ఉంచి, సంరక్షణ చేపట్టేలా ఆర్థిక, విధానపరమైన అండదండలు కావాలి. సత్వర, కీలక చర్యలు చేపట్టడమే ముఖ్యమనేది కోవిడ్ నేర్పింది. అందులోనూ ఇలాంటి మాయరోగాలకు ముకుతాడు వేయాలంటే, తొలి 100 రోజుల్లోని ఆచరణే అతి ముఖ్యం. ఎప్పటికప్పుడు స్వరూప స్వభావాల్ని మార్చుకుంటున్న ఎంపాక్స్ ఆఫ్రికా సమస్య, కేసులు బయట పడ్డ కొన్ని దేశాల తలనొప్పి అనుకుంటే పొరపాటు. ఇది ప్రపంచానికే ముప్పు అని ముందు గుర్తించాలి. 'ఇది మరో కరోనా కాదు' అంటూ డబ్ల్యూహెచ్ఓ అంటున్నా, వైరస్ విజృంభణ ధోరణులు భయపెడుతున్నాయి. టీకాలు, చికిత్సలు లేకుండా ఆఫ్రికా దేశాలను వాటి ఖర్మానికి వదిలేయడం దుస్సహం. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలూ సమన్వయంతో కట్టడికి కృషి చేయాలి. అత్యవసర ఆరోగ్య పరిస్థితి అని ప్రకటించడంలోని అసలు ఉద్దేశం అదే! జంతుజాల వైరస్‌లు పదే పదే ఎందుకు తలెత్తుతున్నాయో దృష్టి పెట్టాల్సి ఉంది. విస్మరిస్తే మనకే కష్టం, నష్టం. పారాహుషార్!

# అసత్య ప్రచారం తగదు

- తుమ్మల అసహనం వ్యక్తం చేశారనడం అవాస్తవం

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో – ప్రభాత సూర్యుడు: రుణమాఫీ సత్వరం అమలు చేయాలని ఎటువంటి నిబంధనలు విధించరాదని రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన సందర్భంగా కొన్ని పత్రికలు, యూట్యూబ్ ఛానెల్స్ అసత్య ప్రచారం చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తీవ్రంగా ఖండించింది. రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ప్రదర్శన కలెక్టరేట్ ఎదుటకు చేరుకుంటున్న సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదే –సమయంలో అక్కడకు రావడం జరిగిందని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు తెలిపారు. పెద్ద సంఖ్యలో హాజరైన రైతులను చూసి సానుకూలతతో కారు దిగి రుణమాఫీ అమలుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి మంత్రి సవివరంగా రైతులకు వివరించారని వారు తెలిపారు. ఏ సందర్భంలోను అసహనం వ్యక్తం చేయడం జరగలేదని మీడియాలో ముఖ్యంగా నమస్తే తెలంగాణ దినపత్రిక, ఒకట్రెండు యూట్యూబ్ ఛానెల్స్లో వచ్చినట్లుగా రైతులపై చెయ్యి ఎత్తడం జరగలేదని తాము రైతు సంఘం బాధ్యులుగా రైతుల పక్షాన ఉన్నామని వారు తెలిపారు. తప్పుడు వార్తలు ప్రజా ఉద్యమాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని జరగని దానిని జరిగినట్లుగా ప్రచురించడం సరి కాదని రమేష్, గోవిందరావు లు తెలిపారు. మేము –మంత్రిని ఘోరావ్ చేయలేదని వారు స్పష్టం చేశారు. మంత్రి తుమ్మల రుణమాఫీ పై ఇచ్చిన వివరణకు రైతుల్లో సంతృప్తి వ్యక్తమైందని వారు తెలిపారు.

# సజ్జల ప్లేసులో విడదల రజిని.. జగన్ భారీ స్కెచ్!



అమరావతి: వైసిపి సోషల్ మీడియా ఇన్చార్జిగా సజ్జల భార్గవరెడ్డిని తప్పించాలని చూస్తున్నారు జగన్. తొలుత నాగార్జున యాదవ్ పేరును పరిశీలించారు. తరువాత తన సమీప బంధువు ఒకరిని తెరపైకి తెచ్చారు. కానీ అధికారికంగా ఇంతవరకు బాధ్యతలు అప్పగించలేదు. మరోవైపు సజ్జల భార్గవ రెడ్డి కూడా బయట ప్రపంచానికి కనిపించడం లేదు.కేసులకు భయపడి ఆయన విదేశాలకు వెళ్లిపోయారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయన స్థానంలో కొత్త వ్యక్తిని తెరపైకి తెచ్చే పనిలో జగన్ ఉన్నట్లు తెలుస్తోంది. పవర్ ఫుల్ వ్యక్తి అయితేనే ఈ ఐదేళ్ల పాటు ధైర్యంగా సోషల్ మీడియాను నడిపించగలరని జగన్ భావిస్తున్నారు. 2014 నుంచి 2019 మధ్య సోషల్ మీడియా ఇన్చార్జిగా విజయసాయిరెడ్డి ఉండేవారు. అప్పట్లో ఆయన చాలా యాక్టివ్ గా పని చేశారు. పార్టీ బాధ్యతలతో పాటు సోషల్ మీడియా విభాగాన్ని చక్కగా నడిపించారు. అప్పట్లో ఉన్న టిడిపి ప్రభుత్వం పై వ్యతిరేకత పెంచడంలో సోషల్ మీడియా బాగానే పనిచేసింది. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఆలోచనలకు తగ్గట్టు సోషల్ మీడియా నడుచుకునేది. అయితే పార్టీలో సజ్జల రామకృష్ణారెడ్డి ఎంట్రీ తర్వాత.. విజయసాయిరెడ్డిని టార్గెట్ చేసుకున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం బాధ్యతలతో పాటు సోషల్ మీడియా విభాగాన్ని హస్తగతం చేసుకోవాలని భావించారు. ఆ విధంగా పావులు కలిపారు. విజయసాయిరెడ్డిని ఉత్తరాంధ్ర రీజనల్ ఇన్చార్జిగా పంపించారు.కేంద్ర కార్యాలయం బాధ్యతలను సజ్జల తీసుకున్నారు. తరువాత సోషల్ మీడియా బాధ్యతలను తన కుమారుడు భార్గవ రెడ్డికి అప్పగించారు.

యువనేత ఫెయిల్యూర్

అయితే వైసిపి సోషల్ మీడియా విభాగాన్ని విజయవంతంగా నడపలేకపోయారు సజ్జల భార్గవ్ రెడ్డి. ఓ నలుగురిని పెట్టుకుని తన సొంత ఎజెండాతో ముందుకెళ్లారు. అనుకున్నట్టుగా ముందడుగు వేయలేకపోయారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమితో సజ్జల భార్గవ్ రెడ్డి చుట్టూ వివాదాలు అలుముకున్నాయి. ముఖ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి వల్లే వైసిపి కి ఓటమి అని సీనియర్ నేతలు భావించారు. ఇదే అభిప్రాయం సర్వత్ర వ్యక్తం కావడంతో సజ్జల రామకృష్ణారెడ్డి కూడా పార్టీలో యాక్టివ్ నెస్ తగ్గించారు.

కేసుల భయంతో అజ్ఞాతంలోకి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సజ్జల భార్గవరెడ్డిని టార్గెట్ చేసుకుంది. కేసులు నమోదు చేయాలని భావించింది. పాత కేసులను తిరగతోడింది. ఇది తెలిసి సజ్జల భార్గవ్ రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. విదేశాలకు వెళ్లిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జ్ పదవికి కొత్త వారి కోసం జగన్ అన్వేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో నాగార్జున యాదవ్ పేరు వినిపించింది. అమెరికాలో ఉన్న జగన్ బంధువు పేరు కూడా ఖరారు అయినట్లు ప్రచారం జరిగింది.

తెరపైకి కొత్త ఇన్చార్జ్

ఇప్పుడు వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జిగా కొత్త పేరు తెరపైకి వచ్చింది. మాజీ మంత్రి విడుదల రజిని అయితే సరిపోతారని జగన్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఎన్నికలకు ముందు విడుదల రజిని సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండేవారు. పార్టీ విధానాలను తీసుకెళ్లారు. ఆమెకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిస్తే కొంత ఖర్చు తగ్గడంతో పాటు పార్టీ సేవలు మెరుగుపడతాయని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికీ సజ్జల రామకృష్ణారెడ్డి తన కుమారుడికి ఆ పదవి ఉండాలని ఆరాటపడుతున్నట్లు సమాచారం. అయితే విడదల రజిని సైతం సజ్జల రామకృష్ణారెడ్డి వర్గం కావడంతో ఆయన సైతం ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది.

# పోలవరం నిర్మాణంలో కీలక పరిణామం..
# రూ.12,500 కోట్ల ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం





భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పోలవరం నిర్మాణానికి నిధులకు ఇచ్చేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 12 వేల 500 కోట్ల రూపాయలు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ప్రాజెక్ట్ తొలి దశ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఓకే చెప్పింది. అలాగే, దేశంలో 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీస్ ఏర్పాటు చేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ఇందులో భాగంగా ఏపీ, తెలంగాణ, బిహార్, పంజాబ్‌లోనూ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీస్ ఏర్పాటు చేయనున్నారు. 28 వేల 602 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టనున్నారు. తెలంగాణలోని జహీరాబాద్, ఏపీలోని ఓర్వకల్లు, కొప్పర్తి ప్రాంతాలను స్మార్ట్ సిటీస్ కోసం ఎంపిక చేసింది కేంద్రం. 2 వేల 621 ఎకరాల్లో 2, 786 కోట్ల రూపాయలతో ఓర్వకల్లు పారిశ్రామిక స్మార్ట్ సిటీలో మౌలిక వసతులు కల్పించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 45 వేల మందికి ఉపాధి లభించనుంది. మొత్తం 12 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయి. 2 వేల 137 కోట్ల రూపాయల వ్యయంతో కడపలోని కొప్పర్తిలో పారిశ్రామిక స్మార్ట్ సిటీని ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 2 వేల 596 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 54 వేల మందికి ఉపాధి లభించనుంది. 3 వేల 245 ఎకరాల్లో తెలంగాణలోని జహీరాబాద్‌లో పారిశ్రామిక స్మార్ట్ సిటీ ఏర్పాటు చేయనున్నారు. 2 వేల 361 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. మొత్తం 10 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్షా 74 వేల మందికి ఉపాధి లభించనుంది. ఆంధ్రప్రదేశ్‌లో పవర్‌లోకి రాగానే పోలవరంపై ఫుల్ ఫోకస్ పెట్టారు ముఖ్యమంత్రి చంద్రబాబు. వీలైంతన త్వరగా ప్రాజెక్టును కంప్లీట్ చేయడమే లక్ష్యంగా.. పనులను పరుగులు పెట్టిస్తున్నారు. లోకల్ ఇంజనీర్ల దగ్గర్నుంచి విదేశీ నిపుణుల సూచనలు సైతం తీసుకుంటూ ముందుకెళ్తున్నారు. బాబు స్పీడుకి కేంద్రం తోడవ్వడంతో.. పనుల్లో మరింత వేగం పెరిగింది. ఇటీవల పోలవరంపై మంత్రులతో అత్యవసర సమావేశం నిర్వహించిన సీఎం చంద్రబాబు.. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎక్స్‌పర్ట్స్ సలహాలు, సూచనలను కేబినెట్‌లో ప్రస్తావించారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తీసుకురావాలన్న దానిపై చర్చించారు. వీటిని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర కేబినెట్ సమావేశంలో భారీగా నిధులు కేటాయిస్తూ ఎన్డీయే సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఇక నీతి ఆయోగ్ మీటింగ్‌లోనూ పోలవరం ప్రాజెక్టుపై ప్రత్యేకంగా ప్రస్తావించారు సీఎం చంద్రబాబు. డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రతిపాదనలు నీతి ఆయోగ్ ముందు పెట్టారు. ప్రాజెక్టుకు ప్రస్తుతం కావాల్సిన నిధులను అడగనున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలోనే మొన్నటి బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటామని స్పష్టం చేసింది కేంద్రం. ఆర్థిక సాయంతో పాటు బ్యాంకు గ్యారెంటీలకు భరోసా ఇచ్చింది. మున్ముందు మరింత సహాయ సహకారాలు అందిస్తామని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్? పార్లమెంటు సాక్షిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పనులనుభాగంగానే.. పోలవరానికి కావాల్సిన నిధుల కేటాయింపునకు కేంద్ర కేబినె కేంద్రానికి వివరిస్తూ.. విడతలవారీగా నిధులు తీసుకురావాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందులో ట్ ఆమోదం తెలిపింది. మొత్తంగా.. పోలవరం ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కూటమి ప్రభుత్వం.. వీలైనంత తర్వగా ప్రాజెక్టును ఫినిష్ చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకెళ్తోంది. కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తూనే.. పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎలాంటి తప్పులు జరగకుండా ముందుకెళ్లాలని భావిస్తున్నారు సీఎం చంద్రబాబు.

# తానా 24వ మహాసభలకు వేదిక ఖరారు..
# ఉదయ్ కుమార్ చాపలమడుగు ఆధ్వర్యంలో వేడుకలు




తానా.. అమెరికాలోకెల్లా అతిపెద్ద తెలుగు వారి సంఘంగా దీనికో పేరు. అమెరికాలో స్థిరపడ్డ తెలుగు వాళ్ల సంక్షేమం కోసం అహర్నిశలు కృషీ చేస్తోంది. ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఒక తాటిపైకి తీసుకువచ్చి ఏకం చేసేలా తానా మహాసభలను నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 2025లో నిర్వహించే తానా 24వ మహాసభలకు సిద్ధమవుతోంది. ఇందుకోసం ఇప్పటి నుంచే సన్నాహాలు జరుగుతున్నాయి. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 2025లో నిర్వహించే తానా 24వ మహాసభలకు డిట్రాయిట్ నగరం వేదిక కానుంది. ఈ మహాసభలకు కో ఆర్డినేటర్‌గా ఉదయ్ కుమార్ చాపలమడుగును నియమించినట్లు తానా కార్యదర్శి రాజా కసుకుర్తి తెలిపారు. ఈ మేరకు బోర్డ్, ఎగ్జిక్యూటివ్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తానా అధ్యక్షుడు నిరంజన్ సృంగవరపు ప్రకటించారు. తానా 2025 మహాసభలు జరిగే ప్రాంతాన్ని ఎంపిక చేసేందుకు నియమించిన ముగ్గురితో కూడిన కమిటి ఇచ్చిన నివేదికను ఈ సమావేశంలో ఆమోదించారు. ఈ కమిటీకి చైర్మన్ గా శ్రీనివాస్ కోనేరు వ్యవహరించారు. సభ్యులుగా నరహరి కొడాలి, శ్రీనివాస్ దాసరి ఉన్నారు. 2025 జూలై మొదటివారంలో ఈ మహాసభలు డిట్రాయిట్ లో అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ప్రతి పదేళ్ళకు ఓసారి డిట్రాయిట్లో మహాసభలు జరగడం ఆనవాయితీగా కనిపిస్తోంది. 2005, 2015 సంవత్సరంలో కూడా డిట్రాయిట్ లో తానా మహాసభలు జరిగిన విషయం విదితమే. ఇప్పుడు ఆ ఆనవాయితీకి కొనసాగింపుగా 2025లో మహాసభలకు వేదికగా డిట్రాయిట్ నిలవడం విశేషం. డిట్రాయిట్ అయితే తెలుగు కమ్యూనిటీకి దగ్గరగా ఉంటుందని, వచ్చిన అతిథులకు వసతి సౌకర్యాలు కల్పించే అవకాశాలు ఎక్కువగా ఉంటుందని కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించిన తరువాత ఈసీ, బోర్డ్ డిట్రాయిట్ ను ఎంపిక చేసినట్లు రాజా కసుకుర్తి తెలిపారు. ఈ తానా 2025 మహాసభలకు చైర్మన్‌గా గంగాధర్ నాదెళ్ళను నియమించారు. తానాలో పాతతరానికి, కొత్త తరానికి బాగా పరిచయం ఉన్న గంగాధర్ నాదెళ్ళ ఈ మహాసభలను కూడా పర్యవేక్షించనున్నారు. ఈ మహాసభల కో ఆర్డినేటర్ ఉదయకుమార్ చాపలమడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లాలోని చల్లపల్లిలో జన్మించిన ఉదయ కుమార్ చాపలమడుగు తానాలో వివిధ కీలక పదవులను నిర్వహించారు. తానాతో ఎంతో అనుబంధం ఉన్న ఉదయ్ కుమార్ వచ్చే సంవత్సరం డిట్రాయిట్లో జరిగే తానా 2025 మహాసభలకు కో ఆర్డినేటర్‌గా వ్యవహరించనున్నారు. డిట్రాయిట్ తెలుగు అసోసియేషన్ (డిటిఎ) కార్యనిర్వాహక కమిటీలో అనేక పదవులను ఉదయ్ కుమార్ నిర్వహించారు. ముఖ్యంగా, బాగా గుర్తింపు పొందిన డిటిఎ 25వ, 40వ వార్షికోత్సవాల నిర్వ హణలో కన్వీనర్ గా ఆయన చేసిన కృషి అందరి ప్రశంసలను అందుకుంది. 2005 డిట్రాయిట్ తానా ద్వైవార్షిక సదస్సుకు డిప్యూటీ కోఆర్డినేటర్ గా కూడా ఆయన సేవలందించారు. 2007లో తానా చైతన్య స్రవంతి కోఆర్డినేటర్ గా కూడా ఆయన పనిచేశారు. ప్రముఖ నటుడు స్వర్గీయ తమ్మారెడ్డి చలపతి రావు అల్లుడైన ఉదయ కుమార్, తన అద్భుతమైన ప్రసంగ నైపుణ్యాల ద్వారా తెలుగు ప్రజలలో విశేషంగా గుర్తింపు పొందారు. జూలై 2025 లో మెట్రో డెట్రాయిట్ లో జరగబోయే తానా 24 వ ద్వైవార్షిక సదస్సుకు కోఆర్డినేటర్ గా ఆయనను ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ను పరిశీలించిన ఎమ్మెల్యే



కల్లూరు -ప్రభాత సూర్యుడు: బుధవారం కల్లూరు మండలం పరిధిలో గల చెన్నూరు గ్రామ పంచాయితీ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నూతన చేతి పంపు ను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభా సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అనంతరం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను పరిశీలించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండలం,కల్లూరు పట్టణ,చెన్నూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



సత్తుపల్లి - ప్రభాత సూర్యుడు: ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బుధవారం సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.31,94,000 రూపాయలు విలువు గల106 చెక్కులను అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పంపిణీ చేశారు. పట్టణం మండలం లో 91 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 92,10,556 రూపాయలు విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి, పద్మా జ్యోతి,గ్రాండ్ మౌలాలి, నాగుల్ మీరా, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా యూత్, నాయకులు పాల్గొన్నారు.

## బాలికలు క్రీడల్లో రాణించాలి

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



సత్తుపల్లి - ప్రభాత సూర్యుడు: బాలికలు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. బుధవారం బాలికల హై స్కూల్ లో సత్తుపల్లి మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. ప్రాథమిక స్థాయిలో ఉన్న బాలికలు క్రీడల్లో ప్రావిణ్యం సంపాదించడం ద్వారా దేశం గర్వించదగే ఉత్తమ క్రీడాకారి ణి లు రాణించవచ్చున్నారు.కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ పాఠశాల బాలికలు చదువు తో పాటు ఆటలలో ప్రతిభ కనబరిచి పాఠశాల కు, తల్లి తండ్రులకు, గురువు లకు, మీ ప్రాంతాలకు మంచి పేరు, గుర్తింపు తీసుకు రావాల న్నారు. ఆటల పోటీల్లో పాల్గొనే బాలికల కు అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆటల పోటీలు నిర్వహిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

## పేదోడి సొంత ఇంటి కళ నేర వేరేదెన్నడూ



సత్తుపల్లి - ప్రభాత సూర్యుడు: పేదోడి సొంత ఇంటి కల నెరవేరే దెన్నడని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ మాజీ డైరెక్టర్ భీమిరెడ్డి పుల్లారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో అరకొర నిధులతో అయ్యే పథకాలు మాత్రమే ప్రారంభమయ్యాయి అన్నారు. భారీగా నిధులు కావలసిన పథకాలను అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఇందులో ప్రధానమైనది పేదోడి ఇంటికల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి సొంత ఇంటి నిర్మానం కొరకు బడ్జెట్ లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రము లో 450000 ఇందిరమ ఇండ్ల నిర్మాన కి 22500కోట్లు అవసరమన్నారు. వెంటనేఈ విడుదల చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గనికి 3500 ఇల్లు కేటాయిస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగం లో వెల్లడించారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8నెలలు గడిచినప్పటికి పేదవారికి సొంత ఇంటి కల నెరవేరలేదన్నారు.ప్రజా పాలనా లో ఇండ్ల కోసం రాష్ట్రం మొత్తం మీద 50లక్ష ల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఏశాఖ ద్వారా పనులు చేయిస్తారో వెల్లడించి వెంటనే నిదులు మంజూరు చేయాలన్నారు. ముందుగా అర్హులైన వారికి ఐదు లక్షలు గాను లక్ష రూపాయలు విడుదల చేయాలన్నారు.

## సిద్దిపేటలో శ్రీచైతన్య పాఠశాలలో
## పీ.డీ.ఎస్.యు నాయకులు ధర్నా..!

ప్రభుత్వ అనుమతి లేకుండా,అసంపూర్తిగా నిర్మాణం అయిన బిల్డింగ్ లో పాఠశాల,హాస్టల్ ఎలా నిర్వహిస్తారని నిలదీత



సిద్దిపేట అర్బన్ - ప్రభాత సూర్యుడు : సిద్దిపేటలో శ్రీచైతన్య పాఠశాలలో పీ.డీ.ఎస్.యు నాయకులు ధర్నా ప్రభుత్వ అనుమతి లేకుండా,అసంపూర్తిగా నిర్మాణం అయిన బిల్డింగ్ లో శ్రీచైతన్య పేరుతో పాఠశాల,హాస్టల్ ఎలా నిర్వహిస్తారని పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ మండిపడ్డారు.బుధవారం పీ.డీ.ఎస్.యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట బైపాస్ రోడ్ లో ఇంకా నిర్మాణ దశలోనే ఉన్న ప్రైవేట్ బిల్డింగ్ లో నిర్వహిస్తున్న శ్రీచైతన్య పాఠశాలలో ధర్నా నిర్వహించారు.యాజమాన్యాన్ని పాఠశాల గుర్తింపు పత్రాలు చూపించాలని నిలదీశారు. సిద్దిపేట ఏంఈఓ యాదవరెడ్డి కి ఫోన్ చేసి పూర్తిస్థాయి అనుమతులు లేక ముందు శ్రీచైతన్య పాఠశాల పేరిట ఇంత జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.తక్షణమే ఈ బిల్డింగ్ లో నుండి పాఠశాల హాస్టల్ ను తరలించాలని హెచ్చరించారు .అనుమతి లేనిదే పాఠశాల నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమని ధ్వజమెత్తారు.ఫీజుల కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఉపేక్షించమన్నారు.అదే విధంగా రంగాధాంపల్లి గ్రామ శివారులో చెరువు శిఖం భూమిలో (బఫర్ జోన్ లో) నిర్మాణం చేసిన పాఠశాలను హైడ్రా లో భాగంగా కూల్చి వేసేలా అధికారులను తక్షణమే జిల్లా కలెక్టర్ ఆదేశించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం శ్రీచైతన్య విద్యా సంస్థలలో ఫీజుల దోపిడీ పై ఈడి, సిబిఐ దర్యాప్తు సంస్థలతో విచారణ చేపట్టాలని అదే విధంగా శ్రీచైతన్య విద్యా సంస్థలలో విద్యార్థుల మరణాల పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.2025-2026 విద్యా సంవత్సరంలో ఈ విద్యా సంస్థల్లో అడ్మిషన్లను నిలిపి వేసేలా విద్యా శాఖను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు నేతలు యాదగిరి, సంపత్, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు అనిల్ మరియు విక్కిరాజు,అనిల్,అజయ్,హరి ,నాగరాజు,శ్రీకాంత్,ప్రశాంత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గంగారం గిరిజన సొసైటీ లో గరం గరం...

సొసైటీ భూముల్లో పాగా వేసిన గిరిజనేతర రైతులు

వీరి మాటే వేదం

రైతుల భూమి ఎకరం భూమి కవులు నలభై వేలు

గిరిజన సొసైటీ భూములకు 15వేలే





ఖమ్మం బ్యూరో:- ఐదు దశాబ్దాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో 50 గిరిజన కుటుంబాలకు 125 ఎకరాల భూమిని వ్యవసాయం చేసుకునేందుకు కేటాయించారు.1972లో గంగారం గట్టుబజారు ( రామ గోవిందాపురం) లో 25కుటుంబాలు, కొమరం భీమ్ కాలనీలోని 25 కుటుంబాలు సమిష్టి వ్యవసాయం చేసుకొని ఫలసాయాన్ని పంచుకునేందుకు 125 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వటం జరిగింది. రెండు దశాబ్దాల వరకు సమిష్టి వ్యవసాయం చేసుకున్న గిరిజనులు ప్రశాంత జీవితాన్ని కొనసాగించారు. ఈ సొసైటీ లోని పలువురు సభ్యులు గిరిజనేతరుల ప్రభావానికి లోనయ్యారు. అప్పటినుంచి గిరిజనేతల దోపిడీ ప్రారంభమైంది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన బాబ్జి అనే రైతు భూమిని అభివృద్ధి పరిచి, బోర్లు వేసి విద్యుత్ మోటాలను అమర్చి 10 సంవత్సరాలు నామమాత్రపు కవులకు మొత్తం భూమిని తన ఆధీనంలో ఉంచుకున్నాడు. అప్పట్లో గంగారంలో రాజకీయపరమైన అలజడి ప్రారంభం కావడంతో బాబ్జి భూములు గిరిజన సొసైటీ కి అప్పగించాడు. ఈసారి అదే గ్రామంలోని మాజీ ప్రజా ప్రతినిధి సొసైటీలోని కొందరిని లోబర్చుకొని నామమాత్రపు కవులకు రెండు దశాబ్దాలుగా భూమిని తన స్వాధీనంలో ఉంచుకున్నాడు.ఇందులో సుమారు 50 ఎకరాల్లో పామ్ ఆయిల్, జామాయిల్ అంటే దీర్ఘకాలిక పంటలను సేద్యం చేస్తున్నాడు. మిగిలిన భూమిలో సీడ్ మొక్కజొన్న సాగు చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ గ్రామంలో ఎకరం కవులు 40 వేల వరకు ఉండగా కేవలం 15000 మాత్రమే చెల్లిస్తున్నాడు. అదేమని ప్రశ్నించిన సొసైటీలోని గిరిజన సభ్యులపై అందులోని తన ఆపల్యంలో ఉన్న గిరిజనులను వారిపై ఉసిగొలుపుతున్నాడు. ఎవరైనా మార్కెట్ రేటు ప్రకారం కవులు చెల్లిస్తానన్న తనకున్న అంగ అర్థబలంతో బెదిరిస్తున్నాడని సొసైటీలను కొందరు సభ్యులు వాపోతున్నారు. సొసైటీ లో ఉన్న పాత సభ్యుల్లో కొందరు మరణించగా వారి వారసులకు ప్రస్తుత కమిటీ చోటు ఇవ్వడం లేదు. భూములపై హక్కులన్నీ కొందరే అస్తగతం చేసుకున్నారన్న ఆరోపణలు వెల్లివిరుస్తున్నాయి. అధికారులు ఉన్నత స్థాయిలో విచారణ జరిపి గిరిజనేతర కవులు రైతుల కబంధ హస్తాల నుంచి గిరిజన సొసైటీ భూములకు విముక్తి కల్పించి 1972 నుంచి ఈ భూమిలో వాటాలు కలిగి ఉన్న కుటుంబ సభ్యులకు తిరిగి భూహక్కులు కల్పించాలని వారు కోరుతున్నారు. ఇదే గ్రామంలో అదే సమయంలో దళితులకు కూడా 125 ఎకరాల భూమిని 50 కుటుంబాలకు జలగం వెంగళరావు ప్రభుత్వం ఇచ్చింది. దళితుల భూమిని 2.5 ఎకరాలుగా విభజించి పంచుకున్నారు. ఈ గిరిజన సొసైటీ ని కూడా రద్దుచేసి ఈ రీతిలోనే భూమిని పంచాలన్న డిమాండు సొసైటీ సభ్యుల్లో ఎక్కువమంది చేస్తున్నారు.

# సాధికారతతో లింగ సమానత్వం

### నాయకత్వ స్థానాన్ని చేపట్టాలి- కృషి, పట్టుదల, ఐక్యతే విజయానికి సోపానాలు

### నారీమణులకు చేయూత అందిస్తున్న పలు వేదికలు



న్యూఢిల్లీ : లింగ అసమానతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను పట్టి పీడిస్తున్నాయి. ముఖ్యంగా వేతనాల విషయంలో పురుషులు, మహిళల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంటోంది. లింగ సమానత్వం కోసం ఎన్ని ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు ( ఎల్ఎఫ్పీఆర్) కేవలం యాభై శాతం పైనే ఉంది. అదే పురుషుల విషయానికి వస్తే 80 శాతం ఉంది. 1990వ దశకంలో వేతన వ్యత్యాసం 48 శాతం ఉండేది. అది 2019 నాటికి 28 శాతానికి తగ్గింది. కానీ అసలైన లింగ సమానత్వానికి అడ్డంకులు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించడం ద్వారా మాత్రమే సమస్యను పరిష్కరించవచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మహిళలపై గృహ, లైంగిక హింస లింగ సమానత్వానికి ఆర్థిక సాధికారత కీలకమన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. మహిళలు తమ జీవన స్థితిగతులను మెరుగుపరచుకోవాలంటే ఆర్థిక స్వాతంత్ర్యం కలిగి ఉండాలన్న విషయంలో సందేహమే లేదు. మహిళలు నాయకత్వ స్థానాల్లోకి ఎదిగి సామాజిక మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా భారత్ వంటి దేశంలో ఇది చాలా అవసరం. ఎందుకంటే 18-48 సంవత్సరాల మధ్య వయసున్న వివాహిత భారతీయ మహిళల్లో 29.3 శాతం మంది గృహ, లైంగిక హింసకు గురవుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగాలు చేసే మహిళల్లో ఈ రేటు మరింత ఎక్కువగా ఉంది.

### కొనసాగుతున్న పురుషాధిక్యత

అయితే కేవలం ఆర్థిక సాధికారత వల్లనే సమస్యలన్నీ మటుమాయం కావు. మహిళలు తమ ప్రాధాన్యతను తెలుసుకొని, నాయకత్వ స్థానాల్లో ఎదగాల్సి ఉంటుంది. మహిళలు వారసత్వ పరంగానే నాయకులు. కుటుంబ అవసరాలను వారు అర్థం చేసుకోగలరు. కుటుంబానికి మద్దతు ఇవ్వగలరు. కుటుంబ సభ్యుల బాగోగులు చూడగలరు. మహిళల్లోని నాయకత్వ నైపుణ్యాన్ని గుర్తించి, వారు సమర్ధవంతంగా పనిచేసేలా సాయపడితే చాలు. కానీ చాలా సమాజాల్లో పురుషాధిక్యతే కొనసాగుతోంది. భర్తను బట్టే భార్యకు సమాజంలో గుర్తింపు వస్తోంది. ఒకరి భార్యగానో, కుమార్తెగానో, సోదరిగానో లేదా తల్లిగానో చూస్తున్నారే తప్ప ఆమె స్వయంగా సాధించిన విజయాలను గుర్తించడం లేదు. ఉదాహరణకు గ్రామ సర్పంచ్గా ఎన్నికైన మహిళపై ఆమె భర్త ప్రభావం తప్పనిసరిగా ఉంటోంది. మన దేశంలో 'సర్పంచ్ భర్త' అనే నానుడి ఎక్కువగా విన్పిస్తుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు తమ గుర్తింపును కాపాడుకుంటూ స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం చాలా కష్టమవుతుంది.

### అది ఓ మాలతి కథ

మాలతి సింగ్ అనే మహిళ గురించి తెలుసుకుంటే సవాళ్లతో కూడిన సమాజంలో అతివల భాగస్వామ్యానికి ఉన్న ప్రాధాన్యత అర్థమవుతుంది. భూమిజ్ గిరిజన తెగలో జన్మించిన మాలతి జీవితం ఆది నుండీ కష్టాలతోనే సాగింది. తండ్రి మద్యానికి బానిస కావడం, ఇల్లు గడవడం కష్టంగా మారడంతో ఆమె పదిహేను సంవత్సరాల వయసులో వివాహం చేసుకోవాల్సి వచ్చింది. అయితే అత్తింటిలోనూ కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. భర్త, అత్త కూడా మద్యానికి బానిసలే. అయినా మాలతి కుంగిపోలేదు. పిల్లల కోసం ధైర్యాన్ని కూడగట్టుకుంది. స్వశక్తితో నాయకురాలిగా ఎదిగింది. తన తెగలో మద్యానికి వ్యతిరేకంగా పోరాడేందుకు స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసింది. ఆమె ప్రయత్నాల ఫలితంగా అక్రమంగా నడుస్తున్న ఎనిమిది మద్యం దుకాణాలు మూతపడ్డాయి. అయితే మాలతి పోరాటంలో విషాదం చోటుచేసుకుంది. మాలతిపై ప్రతీకారంతో మద్యం మాఫియా ఆమె భర్తకు విషం పెట్టి చంపేసింది. అయినా మాలతిలో పోరాట పటిమ తగ్గలేదు. ఓ వైపు దుఃఖాన్ని దిగమింగుకుంటూనే మరోవైపు న్యాయ పోరాటం చేసింది. హంతకులకు శిక్ష పడేలా చేసింది. ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా ధైర్యంతో ముందుకు సాగితే సమాజాన్నే మార్చేయవచ్చునని మాలతి జీవిత కథ నిరూపించింది.

### ఇది ఓ గ్రామం కథ

ఒడిషాలోని తరి గ్రామంలో ఓ మహిళ కథ ఉమ్మడి నాయకత్వ ప్రయోజనాలను చాటిచెప్పింది. ఆ గ్రామంలో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొంది. వ్యవసాయం కుంటుపడింది. నీటి ఎద్దడి కారణంగా అనేక వ్యాధులు ప్రబలాయి. లక్ష్మి బుదులి, నందిని హనంగ నేతృత్వంలో గ్రామంలోని మహిళలు రంగంలోకి దిగారు. నిర్లక్ష్యానికి గురైన చెరువు జలకళ సంతరించుకునేలా చేశారు. ఎన్ని సమస్యలు ఎదురైనా చెరువులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, నీటి నిల్వకు అనువుగా మార్చారు. వారి పట్టుదల ఓ ఉద్యమంగా మారింది. మహిళల కృషి, దీక్షను చూసి గ్రామంలోని పురుషులు, యువత కూడా వారితో జత కలిశారు. చెరువును పునరుద్ధరించి, గ్రామానికి అవసరమైన నీటిని పొందారు. ఇప్పుడు అక్కడ పచ్చని పంటలు కళకళలాడుతున్నాయి. మహిళల ఆధ్వర్యంలో పూల తోటలు అందాలు విరజిమ్ముతున్నాయి. ఉమ్మడి నాయకత్వానికి, ఐక్యతకు ఈ కథ ఓ ఉదాహరణగా నిలుస్తుంది.

### ఉమ్మడిగానే సాధికారత

సాధికారత దిశగా మహిళల ప్రయాణం ఒంటరిగా సాగకూడదు. సంఘటిత శక్తితో, ఒకరి అనుభవాలు మరొకరు పంచుకుంటూ, పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగితే ఓ బృందంగా సాధికారత చేకూరు తుంది. అభివృద్ధి సాధ్యపడుతుంది. 'చర్చ' వేదిక వివిధ నేపథ్యాల నుండి వచ్చిన మహిళలను ఏకం చేస్తోంది. సంప్రదింపులు ప్రారంభించడానికి, వాటిని ప్రోత్సహించ డానికి కృషి చేస్తోంది. ఇలాంటి వేదికల ద్వారా మహిళలు తమ ఆలోచనలను పంచుకుంటారు. సవాళ్లపై చర్చిస్తారు. పరిష్కారాలను వెతుకుతారు. ఆర్థిక స్వావలంబన అనేది ఓ పజిల్ వంటిది. నిజమైన సాధికారత సాధించాలంటే సమాజంలో వేళ్లూనుకుపోయిన గుర్తింపు, నాయకత్వం, సామాజిక కట్టుబాట్లు వంటి అంశాలను ముందుగా పరిష్కరించుకోవాలి. కాబట్టి సాధికారత అనేది వ్యక్తిగత ప్రయాణం కాదు. అది ఓ ఉమ్మడి కృషి.

### మహిళా సాధికారతకు 'దిశ' కృషి

మహిళలు గౌరవప్రదంగా తమ సామర్థ్యాన్ని ప్రదర్శించి, సమాజ అభివృద్ధికి దోహదపడేలా చేసేందుకు టాటా స్టీల్ ఫౌండేషన్కు చెందిన 'దిశ' అనే సంస్థ నడుం బిగించింది. 2027 నాటికి ఆరు వేల మంది మహిళా నాయకులకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. వారంతా లింగ సమానత్వం కోసం, సమాజంలో మహిళలకు మెరుగైన భాగస్వామ్యం కల్పించడం కోసం కృషి చేస్తారు. ముఖ్యంగా నాయకత్వం, పరిపాలన, నెట్వర్కింగ్%ఔ%ఈ మూడు అంశాల పై దిశ దృష్టి సారించింది.ఈ మూడింటిలోనూ ప్రతిభ కనబరిచే మహిళలు తన నైపుణ్యాన్ని, పరిజ్ఞానాన్ని పెంచుకొని వ్యక్తిగత జీవితాల తో పాటు సమాజాలను కూడా సమర్థవంతంగా నడపగలరు. తమ సమాజాల్లో రోల్ మోడల్స్గా ఆవిర్భవించగలరు.దిశ చేపట్టే కార్య క్రమాల ద్వారా మహిళలు సమాజంలో, నిర్ణయాలు తీసుకునే సంస్థల్లో వ్యూహాత్మక స్థానాలను పొందుతారు.మానవ హక్కులు,లింగ సమానత్వం, అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో ఛాంపియన్లుగా నిలుస్తారు.

'చర్చ-2024' వేదిక

ది/నడ్జ్ ఫోరం ఈ నెల 20-22 తేదీల్లో ఏర్పాటు చేసిన 'చర్చ-2024' కార్యక్రమం ఉమ్మడి భాగస్వామ్య వేదిక. పారిశ్రామిక నిపుణులు, భాగస్వాములు దీనికి హాజరై వివిధ అంశాలపై చర్చించారు. 12 అంశాలపై 40 చర్చా గోష్టులు జరిగాయి. వివిధ రంగాలకు చెందిన 20కి పైగా సంస్థలు ఈ కార్యక్రమానికి సహ భాగస్వాములుగా వ్యవహరించాయి.

## కేంద్ర్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి చేంప్పపెట్టులాంటి తీర్పు ఇచ్చిన దేశ అత్యున్నత న్యాయం స్థానం

- ఎమ్మెల్సీ కవిత బెయిల్ మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన బిఆర్ఎస్వి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి



సిద్దిపేట అర్బన్ - ప్రభాత సూర్యుడు: బుదవారం సిద్దిపేట లోని ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి, బి చిన్నకోడూరు మండల అధ్యక్షులు గుజ్జ రాజు బిఆర్ఎస్వి మాజీ మండల అధ్యక్షులు భూక్యా బిక్షపతి నాయక్ గారితో కలిసి మాట్లాడుతు.ఢిల్లీ లిక్కర్ స్కాం లోఎమ్మెల్సీ కవితకు బెయిల్రావడం హర్శనీయమని .పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ కవితపై అక్రమంగా కేసులు పెట్టారని, రాజకీయ కుట్రతో ఎమ్మెల్సీ కవితను జైలుకు పంపినప్పటికి, ఆమె కడిగిన ముత్యంల బయటకు వచ్చారాని అన్నారు. ఈ సందర్భంగా కవిత కక్ష సాధింపు చర్యలో భాగంగానే ఐదు నెలలు జైలులో పెట్టడం బాధాకరమన్నారు ఐదు నెలలుగా జైల్లో నిర్భందించి ఒక మహిళా అని చూడకుండ బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేసిన నీచ రాజకీయానికి సుప్రీంకోర్టు వేలువరించిన తీర్పు చెంప పెట్టులాంటింది అన్నారు. జాతీయ రాజకీయాల్లో కెసిఆర్ ను ఎదురుకోలేక ఆయన కూతురు కవితను నిర్భంధంలోకి తీసుకొని మానసికంగా, నైతికంగా దెబ్బతీయాలనీ బీజేపీ కాంగ్రెస్ కలిసి కుట్రలకు పాల్పడిందని ఆరోపించారు.. బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ కాంగ్రెస్ కలిసి కుట్ర పూరితంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం లో పని చేసిన హరీష్ రావు, కవిత ఉద్యమ నాయకులను వీరిని ఎవరు కూడ చేరిపేయలేరన్నారు ఈ కార్యక్రమంలో చెట్టుపల్లి భాను చందర్, కుర్మ నరేష్, పడిగే లింగం, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

- బిఎస్పీ నాయకులు గ్యార మల్లేష్



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు: గడువు పూర్తయిన యధావిధిగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా కోట్ల రూపాయల వ్యాపారాలు నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఎస్పీ నాయకులు గ్యార మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అబ్దుల్లాపూర్ మెట్ మండల తహసిల్దార్ రవీంద్ర దత్తుకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్యార మల్లేష్ మాట్లాడుతూ.. జనప్రియ ఇంజనీరింగ్ సిండికేట్ యాజమాన్యం స్టోన్ క్రషర్ నడుపుకునేందుకు మండల పరిధిలోని గౌరెల్లి గ్రామంలో 7.5 ఎకరాల ప్రభుత్వ భూమిని లీజు తీసుకొని వ్యాపారం వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే లీజు గడువు 2011 సంవత్సరంలోనే పూర్తయిన కూడా, 14 సంవత్సరాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములను కొల్లగొడుతూ అక్రమ మార్గాన వ్యాపారం నిర్వహిస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ వ్యాపారాన్ని సీజ్ చేసి, వెంటనే ప్రభుత్వ భూమిని జప్తు చేయాలని, గత కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్రం కృష్ణ, చంచల ధనరాజ్, చంచల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215